# OVERALL REVIEW 3

## Lesson 63

## ప్రపంచంలోని కొన్ని వింతలు

## SOME WONDERS OF THE WORLD

*Lesson 63*

# ఏడు పొయ్యిలు

జపానుకు చెందిన గంకై సముద్ర తీరాన, కొండల శ్రేణిలో సముద్రం తొలిచిన ఏడు గుహలు ఉన్నాయి. ‘ననత్సుగమ’ అని వీటికి పేరు. అంటే ఏడు పొయ్యిలు అని అర్థం. సముద్రం పోటులో ఉన్నప్పుడు పడవల- వాళ్ళు యాత్రికులను ఈ గుహల లోపలికి తీసుకుపోతారు. వీటికి ‘సహజ స్మృతి చిహ్నాల’ హోదా ఇవ్వబడింది. ఈ ప్రాంతానికి రావాలంటే కరత్సు నుంచి నేల మార్గాన బస్సులో రావటానికి అరగంట పడ్తుందట.

*చందమామ* మే, 1976.



## The Seven Fire-Places

There are seven caves cut in by the sea in the hills on the shore of Genkai sea in Japan. The name of this place is *Nanatsugama*. It means 'sevn fire-places'. Whenever there is a high tide in the sea, the boatmen take the tourists into these caves. These are given the status of a natural monument. It takes half an hour to go to this place on road from Karatsu.

*Chandamama* May, 1976.

# తొలి వైమానికుల గౌరవచిహ్నం

1903 డిసెంబరు 17న ఉత్తర కారొలైనా రాష్ట్రంలోని ఈ ప్రాంతం నుంచి విల్బర్ రైట్, ఆర్విల్ రైట్ సోదరులు మొట్టమొదట విమానంలో ఎగిరారు. వారి గౌరవార్థం ఈ శిల్పం ఏర్పాటు చెయ్యబడింది.

*చందమామ* జనవరి, 1976.




## The Memorial for the First Fliers

Wilbur Wright and Orville Wright brothers flew in an aeroplane for the first time from this place in the North Carolina State on 17th December, 1903. This monumnet has been erected in their honor.

*Chandamama* January, 1976.

# సరికొత్త అగ్ని పర్వతాలు

కళ్ళ ఎదట సరికొత్త అగ్ని పర్వతాలు పుట్టటం చాలా అరుదు. ఈ శతాబ్దంలో అలాంటి అగ్ని పర్వతం 1944లో మెక్సికోలో పుట్టింది. కిందటి ఏడు రష్యాలోని కామ్చాత్కా ద్వీపకల్పంలో అనేక అగ్ని పర్వతాలు ఒకే సారి పుట్టాయి. ఈ సారి విశేషం ఏమంటే శాస్త్రవేత్తలు అవి ఎక్కడ ఎప్పుడు పుడ్తాయో రెండు వారాలు ముందుగా తెలుసుకుని, వాటి పుట్టుక గమనించటానికి కెమేరాలతో సహా సిద్ధంగా ఉన్నారు.

*చందమామ* ఏప్రిల్, 1976.



New Volcanoes

It is very rare to find new volcanoes being born right in front of our eyes. Such a volcano was born in this century in Mexico in 1944. Many volcanoes were born last year in Kamchatka peninsula in Russia. The special feature this time was that the scientists could know the time and place of the volcano's birth two weeks before and were ready with the cameras to observe the event.

*Chandamama* April, 1976.

## EXERCISES

**a.** Pick out the words from the text of the lesson which are equivalent to the following words.

| | | | |
|---|---|---|---|
| నిరుడు | ముందు | అటువంటి | దారి |
| చాలా | అన్నదమ్ములు | మొదటి | |

**b**. Identify the sentences in passive voice from the text of the lesson and change them into active voice.

**c**. Rewrite the following sentences using -తో సహా.

1. విద్యార్థులు తమ పుస్తకాలు తీసుకువచ్చారు.
2. ఆయన భార్యా పిల్లలను తీసుకుని ఈ ఊరి నించి వెళ్ళిపోయాడు.
3. శర్మ వెళ్ళిపోయాడు; అందరూ వెళ్ళిపోయారు.

**d**. Rewrite the following sentences using అరుదు. or తరుచు whichever is appropriate.

1. శారద చాలా తక్కువగా టీ తాగుతుంది.
2. మా ఊళ్లో దొంగతనాలు జరగటం చాలా తక్కువ.
3. నేను సంవత్సరంలో చాలా సార్లు బెంగుళూరు వెళ్తూ ఉంటాను.
4. గోపాలరావు పొద్దున పూట ఎక్కువగా ఇడ్లీ తింటూ ఉంటాడు.

**e**. Answer the following questions using -న, the locative case suffix.

1. విశాఖపట్నం ఎక్కడున్నది? (సముద్రతీరం)
2. నా పుస్తకం ఎక్కడున్నది? (పెట్టె-పక్క)
3. శర్మ ఎక్కడ కూర్చున్నాడు? (మన ఇద్దరి మధ్య)
4. ఆ కొండ దగ్గరికి వెళ్ళాలంటే ఎటు వైపు వెళ్ళాలి? (ఈ మార్గం)
5. ఎటు వైపు వెళ్తే మీ ఇల్లు దగ్గర అవుతుంది? (ఆ దోవ)
6. ముళ్ళు ఎక్కడ ఎక్కువగా ఉన్నాయి? (ఆ దారి)

**f**. Answer the following questions based upon the text of the lesson.

1. 'ఏడు పొయ్యిలు' అని దేనికి అర్థం?
2. 'ఏడు పొయ్యిలు' ఉన్న ప్రాంతానికి వచ్చేవాళ్ళు ఎట్లా వస్తారు?
3. రైట్ సోదరులు మొట్టమొదట విమానంలో ఎగిరి ఎంత కాలమైంది?
4. అగ్ని పర్వతాలను గురించి అరుదైన విషయం ఏమిటి?
5. శాస్త్రవేత్తలు కెమేరాలతో సిద్ధంగా ఉన్నది ఎందుకు?

## VOCABULARY

| | |
|---|---|
| ప్రపంచం | world |
| పొయ్యి | fire-place |
| సముద్రతీరం | sea-shore |
| శ్రేణి | row; range (n) |
| సముద్రం | sea |
| తొలుచ్ | cut in; carve |
| గుహ | cave |
| పోటు | high tide; swell of the sea |
| పడవ | boat |
| యాత్రికుడు | tourist |
| సహజ | natural |
| స్మృతిచిహ్నం | a memorial; |
| హోదా | status |
| మార్గం | way; path |
| మే | May |
| తొలి | first |
| వైమానికుడు | pilot of an aeroplane |
| గౌరవచిహ్నం | symbol of honour |
| ఉత్తర | north (adj.) |
| ప్రాంతం | area |
| సోదరుడు | brother |
| మొట్టమొదట | at first |
| విమానం | aeroplane |
| ఎగురు | to fly (intr.) |
| గౌరవార్థం | in the honour of |
| శిల్పం | sculputre; sculptured figure or design |
| సరికొత్త | very new |
| అగ్నిపర్వతం | a volcano |
| ఎదట | in front of |
| పుట్టు | to come into existence; to be born; arise |
| అరుదు | rareness; rarity |
| శతాబ్దం | century; a period of hundred years |
| ద్వీపకల్పం | peninsula |
| అనేక | many (adj.) |
| శాస్త్రవేత్త | scientist |
| పుట్టుక | birth |
| గమనించు | observe |
| కెమేరా | camera |
| –తోసహా | along with; together with |
| సిద్ధంగా | ready (adv.) |
| ఏప్రిల్ | April |